# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 445 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శుక్రవారం.22.08.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి








## ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 21**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నేడు(గురువారం) ఢిల్లీకి వెళ్లనున్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పాల్గొనేందుకు రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. ఈ పర్యటనలో పలువురు కేంద్ర మంత్రులను రేవంత్ రెడ్డి కలిసే అవకాశం ఉందని తెలుస్తోంది.


## ఇండియా కూటమిఉపరాష్ట్రపతి అభ్యర్థి మర్యాదపూర్వకంగా కలిసిన బట్టి విక్రమార్క



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 21**

ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టీస్ సుదర్శన్ రెడ్డి నీ బుధవారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేయనున్న తెలంగాణ స్పీకర్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 21**

ఇటీవల నెల రోజుల లోపు పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఆదేశించిన సుప్రీంకోర్టు ఈ నేపథ్యంలో అడ్వకేట్ జనరల్, న్యాయవాదుల సూచనల అనంతరం 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేయాలని నిర్ణయించుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

## వైకల్యం కనిపిస్తున్నా పింఛన్లు రద్దు

ప్రత్తిపాడు : మండలంలోని గొట్టిపాడుకు చెందిన కట్టా కోటేశ్వరరావు, మమత దంపతు రెండో కుమార్తె పుట్టు వికలాంగురాలు. నడవలేదు, మాట్లాడలేదు. సోరియాసిస్, ఇతర ఆరోగ్య సమస్యలూ ఉన్నాయి. వైద్యం చేయించినా ఫలితం దక్కలేదు. పదేళ్ల ఆ బాలిక 2019 నుండి పింఛను పొందుతుండగా ప్రస్తుతం తొలగించారు. ఆ బాలికను ఎత్తుకుని తల్లి ఎంపిడిఒ కార్యాలయానికి వచ్చారు. నడింపాలేనికి చెందిన షేక్ గౌస్య నడవలేక మంచానికే పరిమితమైంది. ఫిట్స్‌కూడా వస్తుంటాయి. ఆమె పింఛనూ రద్దు చేయగా ఆమె కుటుంబీకులు ఎంపిడిఒ కార్యాలయం వద్దకు నానా ఇబ్బందులు పడుతూ ఆమెను తీసుకొచ్చారు.

## సీఎంకు 'జెడ్' కేటగిరి భద్రత



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 21**

ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తాపై జరిగిన దాడి దేశాన్ని ఉలిక్కిపడేలా చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తిపై దాడి జరగడం కలవరానికి గురి చేసింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రికి 'జెడ్' కేటగిరి భద్రత కల్పించనున్నారు. ప్రధానమంత్రి, హెూం మంత్రితో పాటు ముప్పు పొంచి ఉందని భావించే వారికి 'జెడ్' కేటగిరి భద్రతను అందిస్తారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం జిల్లా 8వ డివిజన్ రాష్ట్రంలో మార్పు ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యం అని భావించి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా ఈ ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో రాష్ట్ర ప్రగతి కోసం సీఎం రేవంత్ రెడ్డి గారు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంది అందులో భాగంగా రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత లిరాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు గౌరవ" శ్రీ తుమ్మల నాగేశ్వరావు" గారి ఆదేశాలతో ఈరోజు 8వ డివిజన్ వై.ఎస్.ఆర్ నగర్ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లబ్ధిదారులు దేవర్ల లక్ష్మి , రాగం ముత్తమ్మ మరియు మేడా కళ్యాణి వారి ఖాళీ స్థలంలో నాన్స్ ప్రకారం ముగ్గు పోయించడం మరియు శంకుస్థాపన చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు బోడ శ్రావణ్ కుమార్ గారు మరియు డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ జై తుమ్మల జై జై తుమ్మల గౌరవ" శ్రీ తుమ్మల నాగేశ్వర గారి నాయకత్వం వర్ధిల్లాలి.....



## ప్రధాని, సీఎంలు, మంత్రుల తొలగింపు బిల్లు'పై క్లారిటీ ఇచ్చిన అమిత్ షా

**జైల్లో ఉన్నవారు ప్రధాని, సీఎం, మంత్రులుగా కొనసాగకుండా కొత్త బిల్లులు**

**లోక్‌సభలో మూడు రాజ్యాంగ సవరణ బిల్లులను ప్రవేశపెట్టిన అమిత్ షా**

**రాజకీయాల్లో నైతిక విలువలు పెంచడమే లక్ష్యమని స్పష్టీకరణ**

**అరెస్టయిన 30 రోజుల్లో బెయిల్ రాకపోతే పదవిలో కొనసాగేందుకు అనర్హులు**

**బెయిల్ లభించిన తర్వాతే తిరిగి పదవులు చేపట్టేందుకు అవకాశం**

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 21**

జైల్లో ఉన్నవారు ప్రధాని, సీఎం, మంత్రులుగా కొనసాగకుండా కేంద్రం కొత్త బిల్లు తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. దీనిపై విపక్షాలు భగ్గుమంటున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఈ బిల్లుపై సోషల్ మీడియా వేదికగా వివరణ ఇచ్చారు. రాజకీయాల్లో నైతిక విలువలను పునరుద్ధరించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ కీలక బిల్లు తెచ్చిందని స్పష్టం చేశారు. అరెస్ట్ అయి జైల్లో ఉన్న వ్యక్తులు ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి లేదా మంత్రులు వంటి ఉన్నత రాజ్యాంగ పదవుల్లో కొనసాగకుండా నిరోధించేందుకు ఉద్దేశించిన మూడు రాజ్యాంగ సవరణ బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టినట్టు వెల్లడించారు. స్పీకర్ అనుమతితో సభ ముందు ఈ బిల్లులను ఉంచినట్లు ఆయన తెలిపారు.


బిల్లుల్లోని ప్రధాన నిబంధనలు ఇవే: అమిత్ షా

1. జైల్లో ఉంటే పదవిలో కొనసాగలేరు

ఏదైనా కేసులో అరెస్ట్ అయి జైలులో ఉన్న వ్యక్తి.. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రిగా గానీ, కేంద్ర లేదా రాష్ట్ర మంత్రిగా గానీ తన విధులను నిర్వర్తించలేరు. వారు తమ పదవిలో కొనసాగడాన్ని ఈ బిల్లులు పూర్తిగా నిరోధిస్తాయి.

2. 30 రోజుల గడువు

అరెస్టయిన రాజకీయ నాయకుడు 30 రోజుల్లోగా బెయిల్ పొందడంలో విఫలమైతే, 31వ రోజున వారిని పదవి నుంచి తప్పించాల్సి ఉంటుంది. ఒకవేళ ప్రధానమంత్రి లేదా ముఖ్యమంత్రి వారిని తొలగించకపోతే, చట్టప్రకారం వారు ఆ పదవిలో కొనసాగే అర్హతను వాటంతట అవే కోల్పోతారు. అయితే, న్యాయ ప్రక్రియ ద్వారా బెయిల్ పొందిన తర్వాత




తిరిగి వారిని ఆ పదవుల్లో నియమించేందుకు అవకాశం ఉంటుంది.

3. నైతిక విలువల పరిరక్షణే లక్ష్యం

రాజ్యాంగాన్ని రూపొందించిన సమయంలో, నేతలు అరెస్ట్ అయిన తర్వాత కూడా నైతిక బాధ్యతతో రాజీనామా చేయరని బహుశా మన రాజ్యాంగ నిర్మాతలు ఊహించి ఉండరని అమిత్ షా వ్యాఖ్యానించారు. ఇటీవల కాలంలో కొందరు ముఖ్యమంత్రులు, మంత్రులు అరెస్ట్ అయినా రాజీనామా చేయకుండా జైలు నుంచే ప్రభుత్వాలను నడుపుతున్న దిగ్భ్రాంతికరమైన సంఘటనలు దేశం చూసిందని ఆయన గుర్తుచేశారు. ఈ జాడ్యంపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను, రాజకీయాల్లో దిగజారుతున్న ప్రమాణాలను దృష్టిలో ఉంచుకునే ఈ బిల్లులను తీసుకొచ్చినట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా, ఒక మంత్రి, ముఖ్యమంత్రి లేదా ప్రధానమంత్రి జైలు నుంచి ప్రభుత్వాన్ని నడపడం సరైనదేనా? అనే విషయాన్ని దేశ ప్రజలు తేల్చుకోవాలని అమిత్ షా అన్నారు.

# 30 రోజులు జైల్లో ఉంటే పదవి ఊడినట్టే పీఎం, సీఎం, కేంద్ర, రాష్ట్ర మంత్రులకు ఇదే రూల్

**మూడు కీలక బిల్లులు లోక్సభలో ప్రవేశపెట్టిన అమిత్ షా**
**తీవ్రంగా వ్యతిరేకించిన ప్రతిపక్షాల ఎంపీలు**
**బిల్లు కాపీలు చించి అమిత్ షాపై విసిరిన సభ్యులు**
**అమిత్ షా, కేసీ వేణుగోపాల్ మధ్య మాటల యుద్ధం**
**అధికార, ప్రతిపక్ష పార్టీ ఎంపీల తోపులాట**
**రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చే కుట్ర అని మండిపాటు**
**బిల్లు రాజ్యాంగ విరుద్ధం: ప్రియాంక గాంధీ**
**'క్లీనర్ పాలిటిక్స్' అన్న కేంద్ర ప్రభుత్వం- నిరసనల మధ్యే 3 బిల్లులను జేపీసీకి పంపిస్తూ తీర్మానం**




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 21**

రాష్ట్రంలోని మంత్రి అయినా, దేశ ప్రధాని అయినా తీవ్ర నేరారోపణలతో నెలరోజులు జైల్లో ఉంటే ఆ మరుసటి రోజే గద్దె దిగేలా కేంద్ర ప్రభుత్వం మూడు కీలక బిల్లులను తీసుకొచ్చింది. ఐదేండ్లకు పైగా శిక్ష పడే నేరారోపణలతో వరుసగా 30 రోజుల పాటు జైలులో ఉన్నట్లైతే 31వ రోజు పదవి నుంచి స్వచ్ఛందంగా తప్పుకోవాల్సి ఉంటుందని బిల్లుల్లో పేర్కొంది. రాజీనామాకు నిరాకరించినా 31వ రోజు ఆటోమేటిక్గా పదవి కోల్పోయేలా ప్రతిపాదనలు చేసింది. ఈమేరకు కేంద్రం సిద్ధం చేసిన మూడు బిల్లులను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా బుధవారం లోక్సభలో ప్రవేశపెట్టారు. ఆర్టికల్ 75 (ప్రధానమంత్రి, కేంద్ర మంత్రుల నియామకం), ఆర్టికల్ 164 (సీఎంలు, రాష్ట్ర మంత్రుల నియామకం)లో మార్పుల కోసం 130వ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రతిపాదించారు. కేంద్ర పాలిత ప్రాంతాలు, జమ్మూ కాశ్మీర్కు కూడా ఈ నిబంధన వర్తించేలా.. గవర్నమెంట్ ఆఫ్ యూనియన్ టెరిటరీస్ (సవరణ) బిల్లు–2025, జమ్మూ అండ్ కాశ్మీర్ రీ ఆర్గనైజేషన్ (సవరణ) బిల్లు – 2025ను అమిత్ షా ప్రవేశపెట్టారు. ఈ 3 బిల్లులపై లోక్సభలో ప్రతిపక్ష నేతలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. బిల్లు ప్రతులను చించి అమిత్ షాపైకి విసిరారు. ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలను ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చేందుకు కేంద్రం ఈ బిల్లు తీసుకొస్తున్నదని మండిపడ్డారు. అమిత్ షా మాట్లాడుతుండగానే.. ప్రతిపక్ష, అధికార పార్టీ ఎంపీలు ఒకరిని ఒకరు తోసుకున్నారు. చివరికి 3 బిల్లులను జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపిస్తూ చేసిన తీర్మానానికి సభ్యులు ఆమోదం తెలిపారు.

అమిత్ షా వర్సెస్ కేసీ వేణుగోపాల్

బిల్లులు రాజ్యాంగం, సమాఖ్య వాదానికి వ్యతిరేకంగా ఉన్నట్లు ప్రతిపక్షాలు ఆరోపించాయి. బిల్లులను హడావుడిగా తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశాయి. కొంతమంది ప్రతిపక్ష ఎంపీలు వెల్లోకి దూసుకెళ్లి నినాదాలు చేశారు. దీంతో అధికార, ప్రతిపక్ష పార్టీ ఎంపీల మధ్య వాగ్వాదం చోటు చేసుకున్నది. గుజరాత్ హోంమంత్రిగా ఉన్న టైమ్లో అమిత్ షా అరెస్టయిన అంశాన్ని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ సభలో లేవనెత్తారు. దీన్ని అమిత్ షా ఖండిస్తూ.. అరెస్టుకు ముందు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేశానని, కోర్టు నిర్దోషిగా ప్రకటించాకే ప్రభుత్వంలో చేరానని కౌంటర్ ఇచ్చారు.

జైలు నుంచి పాలిస్తారా.. సిగ్గుచేటు: షా

బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు అమిత్ షా ఈ బిల్లులను సభలో ప్రవేశపెట్టారు. దీనికి ముందు బీజేపీ 3 లైన్ విప్ జారీ చేసింది. ఎంపీలంతా సభకు హాజరుకావాలని, బిల్లులపై చర్చల్లో పాల్గొనాలని ఆదేశించింది. ఆ తర్వాత, అమిత్ షా బిల్లులు ప్రవేశపెట్టిన వెంటనే.. కాంగ్రెస్ ఎంపీలు మనీశ్ తివారి, కేసీ వేణుగోపాల్, ప్రియాంకా గాంధీ వాద్రా, ఎంఐఎం నేత అసదుద్దిన్ ఒవైసీ, టీఎంసీ ఎంపీలు వ్యతిరేకించారు. అమిత్ షా మాట్లాడుతూ.."తీవ్ర నేరారోపణలు ఎదుర్కొంటూ రాజ్యాంగబద్ధమైన పదవుల్లో కొనసాగడం సిగ్గుచేటు. వరుసగా 30 రోజుల పాటు నిర్బంధంలో ఉంటే.. 31వ రోజు అది ప్రధాని అయినా, సీఎంలైనా, కేంద్ర మంత్రులైనా పదవి కోల్పోతారు. గుజరాత్ హోంమినిస్టర్గా తప్పుడు ఆరోపణలతో పోలీసులు నన్ను అరెస్ట్ చేశారు. అప్పుడు నేను పదవికి రాజీనామా చేశా. ఢిల్లీ మాజీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్, తమిళనాడు మంత్రి వీ.సెంథిల్ బాలాజీ వంటివాళ్లు నెలల తరబడి జైల్లో ఉన్నారు. అక్కడి నుంచే పాలన సాగించారు. ఇది కరెక్ట్ కాదు. ఈ బిల్లు చట్టంగా మారితే అందరికీ వర్తిస్తుంది" అని అమిత్ షా అన్నారు.

అధికార, ప్రతిపక్ష ఎంపీల మధ్య తోపులాట

అమిత్ షా మాట్లాడుతుండగానే ప్రతిపక్ష ఎంపీలు బిల్లు ప్రతులను చించి ఆయనపై విసిరారు. దీంతో సభలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. అపోజిషన్, అధికార పార్టీ ఎంపీల మధ్య తోపులాట జరిగింది. ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకున్నారు. కేంద్ర మంత్రులు రవ్నీత్ సింగ్ బిట్టు, కిరణ్ రిజిజు సహా బీజేపీ ఎంపీలు, మార్షల్స్ అమిత్ షాకు రక్షణగా నిలబడ్డారు. ఎంత రిక్వెస్ట్ చేసిన ఎంపీలు వినిపించుకోకపోవడంతో స్పీకర్ సభను వాయిదా వేశారు.

బిల్లులను జేపీసీకి పంపిస్తూ తీర్మానం

బిల్లులను జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపే తీర్మానానికి వాయిస్ ఓటు ద్వారా ఆమోదం లభించినట్లు అమిత్ షా తెలిపారు. కమిటీలో లోక్సభ నుంచి 21 మంది, రాజ్యసభ నుంచి 10 మంది సభ్యులు ఉంటారు. కమిటీత తన రిపోర్టును వచ్చే వింటర్ సెషన్ ప్రారంభంలో హౌస్కు సబ్మిట్ చేస్తుంది. నవంబర్ మూడో వారంలో పార్లమెంట్ వింటర్ సెషన్ ప్రారంభమయ్యే చాన్స్ ఉంది.

రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చే కుట్ర: ప్రతిపక్షాలు

అమిత్ షా ప్రవేశపెట్టిన 3 బిల్లులపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేశాయి. రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చేందుకే బీజేపీ ఈ బిల్లులు ప్రవేశపెట్టిందని టీఎంసీ ఎంపీలు ఆరోపించారు. మోదీ, అమిత్షా రాష్ట్రాలను అస్థిర పర్చేందుకు సరికొత్త పన్నాగాలు పన్నుతున్నారని టీఎంసీ రాజ్యసభ ఎంపీ సాకేత్ గోఖలే విమర్శించారు. కొత్త బిల్లు సమాఖ్య, న్యాయవ్యవస్థలను తప్పించుకొని వెళ్తున్నదని టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా ఆరోపించారు. ఈ బిల్లులు దేశాన్ని 'పోలీస్ స్టేట్'గా మారుస్తాయని ఎంఐఎం నేత అసదుద్దిన్ ఓవైసీ మండిపడ్డారు. వామపక్ష సభ్యులు కూడా వీటిని వ్యతిరేకించారు.

బిల్లుకు మద్దతిచ్చిన శశిథరూర్

ప్రతిపక్షాలన్నీ బిల్లును వ్యతిరేకిస్తుంటే.. కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ మాత్రం మద్దతిచ్చారు. ప్రతిపక్షాల వాదనలను తప్పుబట్టారు. "ఇది ఇంగిత జ్ఞానానికి సంబంధించిన విషయం. ఇందులో ఎలాంటి తప్పు కన్పించడం లేదు" కామెంట్ చేశారు.

బిల్లులో ఏముంది?

ఎన్నికైన ప్రతినిధులు.. ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తారు. వారు రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా ప్రజా ప్రయోజనాలు, ప్రజా సంక్షేమం కోసం పని చేయాలి. తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటున్న ప్రధాని, సీఎంలు లేదంటే మంత్రులు అరెస్ట్ అయి కస్టడీలో ఉంటే.. రాజ్యాంగ నైతికత, మంచి పాలనకు ఆటంకం ఏర్పడుతుంది. చివరికి ప్రజలకు రాజ్యాంగంపై ఉన్న నమ్మకం పోతుంది. తీవ్ర ఆరోపణలు ఎదుర్కొనే ప్రధాని, సీఎంలు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు 30 రోజులు జైల్లో ఉంటే.. 31వ రోజు పదవి కోల్పోతారు. ఇది కన్విక్షన్ (దోషిగా తీర్పు) అవసరం లేకుండా.. కేవలం చార్జెస్, అరెస్ట్ ఆధారంగా జరుగుతుంది. కస్టడీ నుంచి విడుదలయ్యాక సదరు నేత మళ్లీ అధికారం చేపట్టేందుకు అర్హుడవుతారు. ఆర్టికల్ 75, ఆర్టికల్ 164లో సవరణలు చేస్తారు. ఆర్టికల్ 75 అనేది ప్రధాని, కేంద్ర మంత్రులకు వర్తిస్తుంది. ఆర్టికల్ 164 అనేది సీఎంలు, రాష్ట్ర మంత్రులకు వర్తిస్తుంది. ఇప్పటి దాకా ఉన్న చట్టాల కంటే ఇది కఠినమైనది. ఎందుకంటే ఇప్పుడు కన్విక్షన్ తర్వాతే డిస్ క్వాలిఫికేషన్ ఉంది. తాజాగా కొత్త చట్టం అమల్లోకి వస్తే ఆరోపణలు ఎదుర్కొంటూ 30 రోజులు కస్టడీలో ఉన్నా.. పదవి పోతుంది

# విద్యార్థుల అంతర్గత నైపుణ్యాలను వెలికి తీయడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకం: అశ్వరావుపేట ఎంఎల్ఏ జారే అది నారాయణ

**- చదువుతోపాటు నైతిక విలువలు సామాజిక దృక్పథం కలిగి ఉండాలి**





పాల్వంచ టౌన్ ఆగస్టు 21 నివాస్ న్యూస్ ప్రతినిధి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల కమలాపురంలో ఇన్స్పైర్ మరియు ఇగ్నైట్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం మోటివేషన్ విద్యార్థులకు ప్రేరణ,నడవడిక, జ్ఞానం అనే అంశం కార్యక్రమంలో అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ.,. విద్యార్థులకు ప్రేరణ అనేది చాలా ముఖ్యం, జ్ఞానం అంటే కేవలం పుస్తకాలలో ఉన్నది మాత్రమే కాదు, అది విద్యార్థుల జీవితాన్ని అర్థం చేసుకోవడానికి సహాయ ఉపయోగపడుతుందని అన్నారు. జ్ఞానం అంటే కేవలం పుస్తకాలలో ఉన్నది మాత్రమే కాదు. విద్యార్థుల జీవితాన్ని అర్థం చేసుకోవడానికి జ్ఞానం అవసరమని ఆయన అన్నారు. విద్యార్థులలో ఉండే అంతర్గత నైపుణ్యాలను వెలికి తీసి ఉపాధ్యాయులు సర్వశక్తుల కృషి చేయాలని ఆయన కోరారు. విద్యార్థులు చదువుతోపాటు నైతిక విలువలు సామాజిక దృక్పథం, నడవడి జ్ఞానం, సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులు లెర్నింగ్ అండ్ ఎర్నింగ్ బాగా న నేర్చుకున్నప్పుడే ఆర్థికంగా విద్యార్థులు నిలబడతారని, విద్యార్థులు అర్థం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా దమ్మపేట సహాయ గిరిజన అభివృద్ధి అధికారి చంద్రమోహన్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రేరణ అనేది ముఖ్యమని అన్నారు ఉపాధ్యాయులు లక్ష్యాలను ఏర్పరుచుకోవడం లక్ష్యాలను సాధించే విధంగా విద్యార్థులకు జ్ఞానం పెంపొందించే విధంగా చూడాలని అన్నారు. విద్యార్థులు చదవడానికి పుస్తక అలవాటు చేసుకోవాలని ఆయన అన్నారు. ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు బాధ్యతాయుతంగా ఉండి చదువు పైన దృష్టి జ్ఞానం,నడవడిక ప్రేరణ పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. అనంతరం ఇన్స్పైర్ మరియు ఇగ్నైట్ కార్యక్రమంలో మెంటల్స్ కా సంపత్, నవీన్, జైపాల్ ఈ కార్యక్రమానికి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు గోవింద్, ఉపాధ్యాయులు రామ్ కిషన్,సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, లక్ష్మీబాయమ్మ,వెంకటేశ్వర్లు, ప్రత్యూష సూర్యనారాయణ, వెంకన్న,భానుచందర్, రాందాస్, సుందర్, రమేష్, సుందరం, రమేష్, సి ఆర్ టి రవి, సూరయ్య, కృష్ణకుమారి, భీమ్ రాజు,ఎస్ సి ఆర్పి శ్రీను పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం ప్రెస్ క్లబ్ నిర్వహణ కమిటీ ఏర్పాటు



భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 21 నివాస్ న్యూస్ ప్రతినిధి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన భద్రాద్రి కొత్తగూడెం ప్రెస్ క్లబ్ నిర్వహణ కమిటీ ఏర్పాటు అయింది. కొత్తగూడెం పట్టణంలోని యుటిఎఫ్ భవనంలో ప్రింట్ మీడియా జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు. ఈ సమావేశానికి అటెండ్ అయ్యారు. ప్రెస్ క్లబ్ ఏర్పాటు అవశ్యకత పై గురువారం సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తగూడెం ప్రెస్ క్లబ్ కొనసాగించేలా ప్రింట్ అండ్ ఎలక్రానిక్ మీడియా ప్రతినిధులతోహా ప్రెస్ క్లబ్ కార్యనిర్వహణ కమిటీహా సమావేశం జరిగింది. ప్రెస్ క్లబ్ ఏర్పాటు పై ఇష్టాగోష్టి చర్చలు నడిచినా అనంతరం అందరి అభిప్రాయాలను సేకరించారు. చివరగా అందరి ఏకాభిప్రాయం మేరకు ప్రెస్ క్లబ్ కార్యనిర్వహణకు ఏడుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో గౌరవ సహలాదారుడిగా సీనియర్ జర్నలిస్ట్హా లోగాని శ్రీనివాస్,నిర్వాహణ కమిటీ సభ్యులుగాహా ఇమ్మంది ఉదయ్ కుమార్,పోతు రాజేందర్,బి శంకర్,దాసరి వెంకటేశ్వర రావు( డివి),హామంద.రాజేష్ కుమార్,ఎర్రహా నాగేశ్వర్ (ఈశ్వర్)లను ఎంపిక చేసుశారు. ఈ కమిటీ ఆధ్వర్యంలోహా భవిష్యత్తులో ప్రెస్ క్లబ్ నిర్వహణకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా,హాప్రెస్ క్లబ్ సభ్యత నమోదు,ప్రెస్ క్లబ్ నిర్వహణ,ప్రెస్ మీట్స్, రిపోర్టర్ల సంక్షేమంతో పాటు కార్యాచరణకు చేపట్టాల్సిన కార్యక్రమాలు,ప్రెస్ క్లబ్ నిర్వహణకుహాఅధ్యయనం చేసి నేటి పరిస్థితులకు అనుగుణంగా విధి విధానాలను రూపొంచడం జరుగుతుంది అన్నారు. ప్రస్తుతానికి జిల్లా కోర్టు సమీపంలోనిహా ప్రెస్ క్లబ్ నుహా తక్షణమే పునరుద్ధరించి కమిటీ

ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశాలు జరిగెల చర్యలు తీసుకుంటామని కమిటీ సభ్యులు వెల్లడించారు. స్టాఫ్ రిపోర్టర్లు సతీష్,కృష్ణ గోవింద్,కాగితపు వెంకటేశ్వర్లు,అప్పడి లక్ష్మణ్, హెచ్ సత్యనారాయణ(సతీష్), అశోక్,హాఅరుణ్ కుమార్, నరసింహారావు,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, బాధ్యులు,రెడ్డిమల్లహా నవీన్, హాతలారి రవి కుమార్, శివకుమార్,సీనియర్ రీపోర్టర్లు,మోటమర్రి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉండవల్లి నివాసంలో అక్వా కల్చర్ అడ్వైజర్ కమిటీ సమావేశమైంది






**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 21**

అమెరికా ప్రతీకార సుంకాల నేపథ్యంలో రాష్ట్రంలో ఆక్వా రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేందుకు ఉండవల్లి నివాసంలో ఆక్వా కల్చర్ అడ్వైజరీ కమిటీ సమావేశమైంది. సమస్యల పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలపై ఆక్వా ఎగుమతి దారులు, ప్రాసెసింగ్ యూనిట్ల యజమానులు, రైతులు, ఫీడ్ కంపెనీ, హేచరీస్ యజమానులు సలహాలు, సూచనలు అందించారు. రాష్ట్రంలో ఆక్వా రంగానికి అన్ని విధాల అండగా నిలుస్తామని, రష్యా, యూరోపియన్ యూనియన్ మార్కెట్ పై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా వివరించాను. సమావేశంలో చర్చించిన అంశాలతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోవాల్సిన చర్యలపై త్వరలోనే కేంద్రానికి నివేదిస్తామని తెలిపాను.

# పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జంపన్న వాగు అభివృద్ధి మంత్రి సీతక్క!





**హైదరాబాద్ నివాస్ న్యూస్ఆగస్టు 21**

సీఎం రేవంత్ రెడ్డి, ఆదేశాలతో మేడారం జాతరకు వసతులు కల్పిస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. పర్యాటక శాఖతో కలిసి జంపన్న వాగును అభివృద్ధి చేస్తామన్నారు. స్మృతి వనాన్ని 29 ఎకరాల్లో ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర మేడారంకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు. వచ్చే ఏడాది మేడారంలో జరిగే జాతర నిర్వహణ కోసం ప్రభుత్వం రూ.150 కోట్లు విడుదల చేసింది.

# మక్తల్ పట్టణ బంద్ విరమించుకున్న వర్తక సంఘాలు




నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. వర్తక వ్యాపార సంఘం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు స్థానికేతర, మార్వాడి గో బ్యాక్ మక్తల్ బంద్ నిర్ణయం ఉపసంహరించుకున్నట్లు వర్తక సంఘం సభ్యులు ప్రకటించారు. హైదరాబాద్ మోండా మార్కెట్లో జరిగిన గొడవను కొందరు అవకాశంగా తీసుకొని వక్రీకరించి లబ్ధి పొందాలని ఉద్దేశంతో ఇలాంటి తప్పుడు చర్యలకు పాల్పడుతున్నట్లు వారు గుర్తించారని సంఘం నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర నాయకుల సూచన మేరకు మక్తల్ పట్ట బంద్ విరమించామన్నారు.


# యూరియా అక్రమ రవాణాపై చెక్పోస్టు.ఏర్పాటు



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట.జిల్లా మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలం. ఇతర రాష్ట్రాలకు యూరియా అక్రమ రవాణాను అరికట్టేందుకు అధికారులు నారాయణపేట కర్ణాటక సరిహద్దులో కృష్ణ చెకోపోస్టు ఏర్పాటు చేశారు. యూరియా అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. చెకోపోస్టులో సిబ్బంది 24 గంటలు పగడ్బందీగా విధులు నిర్వర్తిస్తూ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. అక్రమ రవాణా ప్రయత్నం చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదలబోమని హెచ్చరించారు.

# సీఎస్ కార్యాలయానికి వచ్చిన అరుదైన పక్షి





**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 21**

తెలంగాణ సచివాలయంలోకి ఒక ఆఫ్రికన్ గ్రే చిలుక వచ్చింది. ఇది అనుకోకుండా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఛాంబర్లో లోకి వచ్చి డెస్కు వాలింది. సిబ్బంది అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా, వారు వచ్చి చిలుకను గుర్తించి వెంట తీసుకువెళ్లారు. వర్షాల కారణంగా ఇది వచ్చి ఉండొచ్చని భావిస్తున్నారు.

# సీపీ ముందు లొంగిపోయిన మావోయిస్టులు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 21**

తెలంగాణలో మరో ఇద్దరు మావోయిస్టులు పోలీసులు ముందు లొంగిపోయారు. రాష్ట్ర కమిటీ మెంబర్ కాకరాల సునీత అలియాస్ బద్రి (మావోయిస్టు కేంద్రకమిటీ సభ్యుడు సుధాకర్ భార్య), చెన్నూరు హరీష్ అలియాస్ శ్రీను రాచకొండ సీపీ సుధీర్ బాబు ఎదుట లొంగిపోయారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్లే మావోయిస్టులు లొంగిపోతున్నారని సీపీ తెలిపారు.


# తొలిసారి భారత రూపాయిలు వాణిజ్యం చేయనున్నాయి




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 21**

డాలర్ స్థానాన్ని భర్తీ చేయనున్న ? రూపాయి ఇంకా ప్రపంచంలో ఏ దేశంలో నైనా రూపాయి చెల్లుబాటు ఏ విధంగా వ్యాపార లావాదేవీలు కొనసాగించే విధంగా ముందడుగు వేసిన బ్రిక్స్ దేశాలు ఇది మంచి శుభ పరిణామం..ట్రంప్ గాడికి ఇక మిగిలేది కంపే నా.. డాలర్ విలువ పడి పోయే రోజులు దగ్గర లోనే ఉన్నాయా..?

# అగ్ని-5 మిస్సైల్ పరీక్ష విజయవంతం



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 21**

ఐదు వేల కిలోమీటర్ల లక్ష్యాన్ని ఛేదించగల బాలిస్టిక్ క్షిపణి అగ్ని-5 ఒడిశాలోని చాందీపూర్ ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుంచి ప్రయోగం అగ్ని-5 మిసైల్‌ను భారత్ విజయవంతంగా పరీక్షించిందని వెల్లడించిన రక్షణ శాఖ వర్గాలు.

# 53 లక్షల విలువచేసే నిషేధిత గంజాయిని పట్టుకున్న పాలవంచ పోలీస్





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ ఆగస్ట్ 21**

ఒడిస్సా రాష్ట్రం నుండి కేరళకు డీసీఎం వ్యాన్ లో తరలిస్తున్న ముగ్గురు నిందితుల నుండి 53 లక్షల విలువచేసే 107 కేజీల నిషేధిత గంజాయిని పాల్వంచ లో స్వాధీనం. డీసీఎం వ్యాన్,1 కారు, ఆరు సెల్ ఫోన్లు, 6 నైన్ ఎం ఎం పిస్టల్స్ ,12 ఖాళీ మ్యాగజైన్స్,45 బుల్లెట్లు ,35,500 నగదు,స్వాధీనం ... విలేకరుల సమావేశంలో వెల్లడించిన ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు...

# గోవిందరావుపేట మండలం రాఘవపట్నం గ్రామం దశదిన కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించిన బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి



**ములుగు నివాస్ న్యూస్ ఆగస్టు 21**

రోజు గోవిందరావుపేట మండలంలోని రాఘవపట్నం గ్రామానికి చెందిన సువర్ణపాక రంజిత్ అనారోగ్యంతో మృతి చెందినారు, ఈరోజు దశదిన కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి అదేవిధంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల అధ్యక్షుడు లకావత్ నరసింహ నాయక్, కంఠం నాగేశ్వరరావు, నాం పూర్ణచందర్, చుక్క గట్టయ్య, ఎట్టి జగదీష్, దర్శనాల సంజీవ, చుంచు యాకూబ్, ఇరుప సారయ్య, మాలోతు రవి, బొల్లం శివ, సామ నాగక్క, ఇరుప విజయ, తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న గోదావరి వరద ఉధృతి.



**భద్రాచలం నివాస్ న్యూస్ ఆగస్టు 21**

భద్రాచలం వద్ద 50.3 అడుగుల నీటిమట్టం. ధవళేశ్వరం వద్ద ఇన్,ఔట్ ఫ్లో 9.75 లక్షల క్యూసెక్కులు. మరికాసేట్లో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ. కృష్ణమ్మ పరుగులు ప్రకాశం బ్యారేజి వద్ద ఇన్,ఔట్ ఫ్లో 5.04 లక్షల క్యూసెక్కులు. కొనసాగుతున్న మొదటి ప్రమాద హెచ్చరిక. గోదావరి, కృష్ణా, తుంగభద్ర నదీ పరివాహక/లంకగ్రామ/లోతట్టు ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి ప్రఖర్ జైన్, ఎండీ, విపత్తు నిర్వహణ సంస్థ

# శ్రీశైలం పవిత్రతను దెబ్బతీసే కుట్రలు రాజాసింగ్



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 21 శ్రీశైలంలో దాదాపు అన్ని దుకాణాలను ముస్లింలు, క్రిస్టియన్స్ ఆక్రమించారని టి జి ఎం ఎల్ ఏ రాజాసింగ్ ఆరోపించారు. 'శ్రీశైలంపుణ్యక్షేత్రం పవిత్రతను దెబ్బతీయడానికి ఎప్పట్నుంచో కుట్రలు జరుగుతున్నాయి. గత ప్రభుత్వంఓట్ బ్యాంక్ కోసం ముస్లింలు, క్రైస్తవులను అక్కడ స్థిరపరిచింది. ఈవిషయంసీఎంచంద్రబాబు,పవన్కు తెలీదా? ఎందుకు వారిని తొలగించట్లేదు? అలాంటివారిని వెంటనే సున్నిపెంటకు తరలించాలి'అనివిజ్ఞప్తి చేశారు.

# కాళేశ్వరం కూలితే రంగనాయక సాగర్‌కు నీళ్లు ఎట్లొచ్చినయ్

## ప్రాజెక్టు కూలడం కాదు.. రేవంత్ మైండ్ దెబ్బతిన్నది
## రంగనాయకసాగర్ కాళేశ్వరంలో అంతర్భాగం కాదా?
## కాళేశ్వరం ప్రాజెక్టులపై బహిరంగ చర్చకు వస్తారా?
## సీఎం, పీసీసీ చీఫ్ ఎవరు వచ్చినా మాట్లాడుకుందాం
## మాజీ మంత్రి హరీశ్‌రావు సవాల్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 21**

సిద్దిపేట, ఆగస్టు 20 'కాళేశ్వరం ప్రాజెక్టు కూలితే రంగనాయకసాగర్‌కు గోదావరి జలాలు ఎలా వచ్చాయి? ఎకడో ఒకచోట ఒక పిల్లర్ కుంగితే కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం కూలిందని సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గ్లోబల్ ప్రచారాలకు పాల్పడటం సిగ్గుచేటు' అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. రంగనాయకసాగర్ కాళేశ్వరంలో అంతర్భాగం కాదా? అని ప్రశ్నించారు. కాళేశ్వరం కూలడం కాదు రేవంత్‌రెడ్డి మైండ్ దెబ్బతిన్నదని ఫైర్ అయ్యారు. బుధవారం ఆయన కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన సిద్దిపేట జిల్లాలోని రంగనాయక సాగర్‌ను సందర్శించారు. అనంతరం అక్కడే మీడియాతో మాట్లాడారు. 'కాళేశ్వరం ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా? ఎవరు వస్తారో రండి. సీఎం వస్తారా? పీసీసీ అధ్యక్షుడు వస్తారా? రండి. ఇక్కడే ప్రాజెక్టు కట్టలపైనే కూర్చుండి మాట్లాడుకుందాం' అని సవాల్ విసిరారు. కాళేశ్వరం ప్రాజెక్టులో రంగనాయకసాగర్ ఒక భాగమని ఈ ప్రాజెక్టులోకి వస్తున్న నీటిని చూసి కాంగ్రెసోళ్లు కండ్లు తెరవాలని సూచించారు. తప్పుడు ప్రచారాలు చేస్తే ప్రజలు నమ్మే స్థితిలో లేరని స్పష్టంచేశారు. వరద నీరు సముద్రంలో వృథాగాపోతున్నా రేవంత్‌రెడ్డి చూసీచూడనట్టు వ్యవహరించడం దారుణమని అన్నారు. ఎల్లంపల్లి వద్ద ఐదు లక్షల క్యూసెకుల నీరు వృథాగా పోతుందని తెలిపారు. మోటర్లు ఆన్ చేస్తే ప్రాజెక్టులు నిండుతాయని, ఫలితంగా యాసంగి పంటకు సరిపడా నీళు అందుబాటులో ఉంటాయని చెప్పారు. హైదరాబాద్ మూసీ నదికి గోదావరి జలాలు తీసుకొస్తానని చెప్తున్న రేవంత్‌రెడ్డి ఆ జలాలను ఎకడినుంచి తెస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా కాళేశ్వరంపై బురద రాజకీయాలు మాని సముద్రంలో వృథాగా పోతున్న ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలని సూచించారు. గోదావరి పరీవాహక ప్రాంతాల్లో ఇంకా 213 టీఎంసీల నీళ్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ప్రాజెక్టులపై రాజకీయాలు చేయడం మానుకోవాలని అన్నారు. రేవంత్‌రెడ్డి తుగ్లక్ పాలనతో రాష్ట్ర ప్రజలు ఆగమవుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా తప్పుడు ప్రచారాలు మాని వెంటనే మోటర్లను ఆన్ చేసి ప్రాజెక్టులన్నీ నింపాలని డిమాండ్ చేశారు.

యూరియాపై కుంభకర్ణ నిద్ర

కేసీఆర్ ప్రభుత్వం రైతులకు అగ్ర తాంబూలం వేస్తే.. రేవంత్ సర్కార్ అధఃపాతాళానికి తొక్కిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి ప్రభు త్వం కుంభకర్ణుడిలా నిద్రపోతున్నదని ఆరోపించారు. రేవంత్‌రెడ్డికి ముందు చూపులేకపోవడం వల్లే యూరియా కోసం రైతులు కన్నీళ్లు పెట్టుకునే పరిస్థితి కనిపిస్తున్నదని మండిపడ్డారు. బుధవారం ఆయన సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు నానా అవస్థలు పడుతున్నారని, రైతులకు కంటి నిండా నిద్రపట్టడం లేదని అన్నారు.

గ్రామాలన్నీ యూరియా కోసం ఉద్యమిస్తున్నాయని చెప్పారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో చెప్పులు లైన్‌లో పెట్టే పరిస్థితి నుంచి కేసీఆర్ ప్రభుత్వంలో చెప్పులకు చెక్ పెట్టి రైతుల చెంతకు యూరియా అందించిన విషయాన్ని గుర్తుచేశారు. 51 సార్లు ఢిల్లీ వెళ్లిన రేవంత్‌రెడ్డికి యూరియా తెచ్చే దమ్ములేదు, ఆయనకు ముందుచూపులేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. రేవంత్‌రెడ్డి ఎమర్జెన్సీ పాలన తెచ్చారని, నోరు విప్పితే కేసీఆర్‌ను తిట్టుడు తప్ప ఏం లేదని దుయ్యబట్టారు. వెంటనే రైతులకు యూరియా అందించాలని లేకుంటే యూరియా కోసం ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# హైదరాబాద్ రిక్రూట్మెంట్లో నకిలీ సర్టిఫికెట్ల కలకలం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 21**

పోలీస్ శాఖలో నకిలీ సర్టిఫికెట్లు వెల్కిరావడంతో తీవ్ర చర్చనీయాంశం అయ్యింది. ఇలా నకిలీ సర్టిఫికెట్లతో ఎంతమంది పోలీసులు ఉద్యోగాలు చేస్తున్నారో.. అనే అనుమానాలకు ఈ ఘటన తావిస్తోంది. హైదరాబాద్ తెలంగాణ పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్మెంట్లో నకిలీ సర్టిఫికెట్లు కలకలం రేపాయి. 2022 నోటిఫికేషన్లో సెలెక్ట్ అయిన కానిస్టేబుళ్లు ఫేక్ సర్టిఫికెట్లు సబ్మిట్ చేసినట్లు అధికారులు గుర్తించారు. హైదరాబాద్ పరిధిలో ఉద్యోగం కోసం స్థానికతను చూపించడానికి నకిలీ బోనఫైడ్ సర్టిఫికెట్లు సమర్పించినట్ల తెలిపారు. నకిలీ సర్టిఫికెట్లు సమర్పించిన 59 మందిలో 54 మంది కానిస్టేబుల్ సెలెక్టెడ్ క్యాండిడేట్స్ అని పేర్కొన్నారు. వారిపై సిసిఎస్లో కేసు నమోదు చేసినట్లు చెప్పారు. నకిలీ సర్టిఫికెట్లు సమర్పించిన అభ్యర్థుల శిక్షణను నిలిపివేసి, తదుపరి చర్యలకు సిద్ధమవుతున్నట్లు అధికారులు వెల్లడించారు. అయితే.. నకిలీ సర్టిఫికెట్ల ప్రస్తావన మనం ఎక్కడో ఓ చోట చూస్తునే ఉంటాం.. కానీ పోలీస్ శాఖలో నకిలీ సర్టిఫికెట్లు వెల్కిరావడంతో తీవ్ర చర్చనీయాంశం అయ్యింది. ఇలా నకిలీ సర్టిఫికెట్లతో ఎంతమంది పోలీసులు ఉద్యోగాలు చేస్తున్నారో.. అనే అనుమానాలకు ఈ ఘటన తావిస్తోంది. ఈ మేరకు అధికారులు ప్రతి అభ్యర్థి సర్టిఫికెట్లను క్షుణంగా పరిశీలిస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో యూరియా కోసం రైతులు కాళ్లు మొక్కే దుస్థితి హరీష్ రావు

## కేసీఆర్ గోదావరి జలాలతో రైతుల పాదాలు కడి గారు
## రేవంత్ రైతులతో అధికారుల కాళ్లు మొక్కిస్తున్నాడు
## ఆయనకు అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ యూరియాపై లేదు
## కాంగ్రెస్ మంత్రులను గ్రామాల్లో తిరగనివ్వం హరీశ్



సిద్దిపేట/హైదరాబాద్ నివాస్ న్యూస్ఆగస్టు 21గోదావరి జలాలతో రైతుల పాదాలు కడిగితే, రేవంత్‌రెడ్డి యూరియా కోసం రైతులతో పోలీసుల కాళ్లు మొక్కిస్తున్నాడని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. యూరియా బస్తాకోసం రైతులు అధికారుల కాళ్ళు మొక్కే దుస్థితి రావడం అత్యంత బాధాకరమన్నారు. సీఎం రేవంత్‌కు అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ, యూరియా మీద లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం సిద్దిపేట నియోజక వర్గంలో పర్యటించిన హరీశ్‌రావు చిన్నకోడూర్ మండలంలోని రంగనాయకసాగర్‌ను సందర్శించారు. అంతకుముందు నంగునూర్ మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. యూరియా ఇవ్వని కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో తిరిగే హక్కు లేదని, కాంగ్రెస్ మంత్రులను ఎక్కడిక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో ఎమర్జెన్సీ తరహా పాలన కొనసాగిస్తున్నారని, యూరియా సరఫరాపై ఇప్పటివరకు ఆయన ఒక్కసారి కూడా సమీక్ష నిర్వహించలేదని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే రైతులకు యూరియా అందించాలని, లేదంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. వడ్లు అమ్మి మూడు నెలలైనా రైతులకు రూ. 1,300 కోట్లు బోనస్ డబ్బులు చెల్లించలేదని హరీశ్‌రావు ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందని రేవంత్‌రెడ్డి గ్లోబల్ ప్రచారం చేస్తున్నారని, రంగనాయకసాగర్ ఉన్న నీళ్లు కాళేశ్వరం జలాలు కావా అని ప్రశ్నించారు. ఎల్లంపల్లి వద్ద 5 లక్షల క్యూసెక్కుల నీరు వృధాగా పోతోందని, మోటార్లను ఆన్ చేయాలని డిమాండ్ చేశారు.

## రైతులపై లాఠీఛార్జ్ తీవ్రంగా ఖండించిన హరీశ్‌రావు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 21**

మహబూబాబాద్ జిల్లా నర్సింహులుపేట మండలంలో ఎరువుల కోసం లైన్‌లో నిలుచున్న రైతులపై లాఠీచార్జ్ చేసిన ఈ ప్రభుత్వ నిరంకుశత్వాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ చెప్పిందేంటి ఈరోజు చేస్తున్నది ఏమిటో ప్రజలు గమనిస్తున్నారు అని ఆయన చెప్పారు. సకాలంలో రైతులకు ఎరువులు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులు పెట్టడమే కాక వారిని పోలీసులతో కొట్టించడం సిగ్గుచేటు. కాంగ్రెస్ ప్రభుత్వ చేతకానితనం వల్లే ఈరోజు రైతులు రోడ్డుపైకి వచ్చి రాత్రి పగలు లైన్‌లో వేచి ఉండాల్సిన దుస్థితి వచ్చింది. దీనికి ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పవలసింది పోయి రైతులపై లాఠీచార్జ్ చేయడం దుర్మార్గం అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఎరువుల కోసం రైతులు ఇంకా ఎన్ని అవస్థలు పడాలి? ఎన్ని అవమానాలు ఎదుర్కోవాలి రేవంత్ రెడ్డి..? ముఖ్యమంత్రి స్వయంగా హోం మంత్రిగా ఉంటూ పోలీసులతో రైతులపై లాఠీచార్జ్ చేయించడం అమానుషం. రేవంత్ రెడ్డి వెంటనే రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## మియాపూర్ లో దారుణం ఒకే కుటుంబంలో 5 గురు మృతి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 21**

ఒకే కుటుంబానికి చెందిన 5 మంది అనుమానస్పదా స్థితిలో మృతి చెందిన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మక్త మహబూబ్ పేట్ కాలనిలో నివాసం ఉంటున్న ఉప్పరి లక్ష్మయ్య (60), ఉప్పరి వెంకటమ్మ (55),కూతురు కవిత (24) అల్లుడు అనిల్ (32 ) మనుమడు అప్పు (2) మృతి వాత పడ్డారు.మియాపూర్ పోలీసులు క్లూస్ టీమ్ తో సంఘటన స్థలానికి చేరుకొని ధర్యాప్తు చేస్తున్నారు. ఆత్మహత్య లేదా ఎవరైనా హత్య చేశారా అనే కోణంలో మియాపూర్ పోలీసులు ధర్యాప్తు చేస్తున్నారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## ట్రాన్స్ జెండర్లను సెక్యూరిటీ విధుల్లోకి తీసుకోనున్న తెలంగాణ ప్రభుత్వం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 21**

జీహెచ్ఎంసీ, ఆర్టీసీ, హెచ్ఎండీఏల్లో సెక్యూరిటీ విధుల్లోకి ట్రాన్స్ జెండర్లు గత ఎనిమిది నెలలగా హైదరాబాద్‌లో ట్రాఫిక్ అసిస్టెంట్లుగా సేవలు అందిస్తున్న వీరిని మరికొన్ని విభాగాల్లోను సేవలు వినియోగించుకోవాలని భావిస్తున్న ప్రభుత్వందశల వారీగా ఐటీ కంపెనీలకు కూడా సెక్యూరిటీ విధుల్లోకి ట్రాన్స్ జెండర్లను తీసుకునేలా విధానం రూపొందించనున్న ప్రభుత్వం.

## నేడు ఆక్వా రైతుల సదస్సు

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ఉండి : అమెరికా సుంకాల దెబ్బతో కుదేలైన ఆక్వా రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ఈ నెల 21వ తేదీ గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు ఉండి మార్కెట్ యార్డులో నిర్వహించనున్నట్లు ఆక్వా రైతుల సంఘం జిల్లా నేతలు జీను ఆదినారాయణ, డొక్కు స్వామి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన సీడ్, ఫీడ్ అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కనీస మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ సదస్సు నిర్వహిస్తున్నామని, ఆక్వా రైతులంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## పనుల జాతర 2025 పోస్టర్ ఆవిష్కరించిన మంత్రులు

Panula Jathara - 2025 - Works Plan

| Sl.No | Panula Jathara Panulu | పనుల వివరాలు | No of works | Amount Rs in Cr. |
|---|---|---|---|---|
| 1 | Anganwadi Building | అంగన్వాడీ భవనాల నిర్మాణం | 1630 | 89.33 |
| 2 | Gram PanchayatBuilding | గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం | 3157 | 411.72 |
| 3 | Cattle Shed | పశువుల కొట్టాలు | 11400 | 114.00 |
| 4 | Poultry Shed | కోళ్ళ షెడ్ల నిర్మాణం (100 కోళ్ళు) | 2850 | 28.50 |
| 5 | Goat Shed | గొర్రె/మేకల షెడ్ల నిర్మాణం | 1140 | 11.40 |
| 6 | New Open Well | బావుల త్రవ్వకం | 570 | 17.10 |
| 7 | Farm Pond | ఫారం పాండుల నిర్మాణం | 5700 | 142.50 |
| 8 | School Toilet | ప్రభుత్వ పాఠశాలలో మూరుగుదొడ్ల నిర్మాణం | 1140 | 22.80 |
| 9 | Mitti Moram roads | వ్యవసాయ పొలాలకు మట్టి రోడ్ల నిర్మాణం | 1920 | 192.00 |
| 10 | Roof Top Harvesting structures | ప్రభుత్వ భవనాల లో వర్షపు నీటి సేకరణ పిట్ల నిర్మాణం | 5700 | 14.25 |
| 11 | Water harvesting ponds | నీటి నిల్వ కుంటల నిర్మాణం | 5700 | 142.50 |
| 12 | Fish Ponds | ఉమ్మడి భూములలో చేపల చెరువుల నిర్మాణం | 1140 | 31.35 |
| 13 | Staggered Trenches | ఖండిత కందకాలు మరియు నీటి నిల్వ కందకాలు | 11400 | 136.80 |
| 14 | Check Dam/mini Percolation Tank | చెక్ డామ్ / ఊట కుంటలు | 3420 | 85.50 |
| 15 | Nursery | నర్సరీల పెంపకం | 12756 | 109.70 |
| 16 | Plantations | ఈత మరియు ఇతరాత్ర వ్యక్తిగత మొక్కల పెంపకం | 11400 | 68.40 |
| 17 | CC Roads | అంతర్గత సి. సి. రోడ్ల నిర్మాణం | 570 | 185.35 |
| 18 | NADEP/Vermi compost | | 5660 | 14.15 |
| | **MGNREGS Sub Total** | | **87253** | **1817.34** |
| 18 | ENC | CRR & MRR రోడ్ల నిర్మాణం | **122** | 60.56 |
| | **Sub Total** | | **122** | **1877.90** |
| 19 | SBM G | స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) | 10786 | 165.93 |
| | **Sub Total** | | **10786** | **2043.83** |
| 20 | PMKSY | వాటర్ షెడ్ పనులు | 3428 | 155.00 |
| | **Sub Total** | | **3428** | **155.00** |
| | **Total** | | **101589** | **2198.83** |

**ములుగు జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 21**

పంచాయతీ రాజ్ శాఖలో శుక్రవారం నుంచి పనుల జాతర మొదలు కానుంది. ఈ మేరకు పనుల జాతర 2025 పోస్టర్ను మంత్రులు సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ ఆవిష్కరించారు. రూ.2,198 కోట్లతో చేపట్టే 1,01,589 పనుల వివరాలను మంత్రి సీతక్క మీడియాకు వెల్లడించారు. ఈ జాతరలో పాల్గొనాలని ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు వ్యక్తిగతంగా తనకు లేఖలు రాసినట్లు తెలిపారు. ప్రజలకు ఉపాధితో పాటు, గ్రామాల రూపు రేఖలను మార్చేందుకు పనుల జాతర తోడ్పడనుంది. ఉపాధితో పాటు, గ్రామాల రూపు రేఖలను మార్చేందుకు పనుల జాతర తోడ్పడనుంది.

## యూరియా కష్టాలు

### యూరియా కోసం వచ్చి క్యూ లైన్లో సొమ్మసిల్లి కిందపడిన రైతు తల పగిలి తీవ్ర గాయం



**మహబూబాద్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 21**

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో బుర్కితండా గ్రామపంచాయతీలో మల్లమ్మ కుంట తండాకు చెందిన అజ్మీరా లక్క, విజయ అనే దంపతులకు 20 రోజులైనా యూరియా దొరకడం లేదని ఇవాళ ఇస్తున్నారని తెలిసి భార్య భర్తలు వచ్చి లైన్లో నిలబడ్డారు అయితే లక్కకు గతంలో పక్షపాతం ఉండగా అదే బాధలో యూరియా కోసం రాగా లైన్లో నిలబడి ఒకసారిగా సొమ్మసిల్లి మెట్ల పైనుంచి కింద పడడంతో తల పగిలి తీవ్ర గాయం వెంటనే అక్కడ ఉన్న సిబ్బంది లక్కను పైకి లేపి ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు

## సహృదయం చాటుకున్న కేసా శ్రీనివాస్



**నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ:**

పాల్వంచ మండలం లక్ష్మీదేవి పల్లి లోని సాయి బాబా గుడి పక్కన ఉన్న చిన్న శిశు మందిర్ స్కూల్ యందు చదువుకునే చిన్నారులు వర్షం వచ్చినప్పుడు వారు ఉండే రూముల పై కప్పు రేకులు పగిలిపోయి ఉండడం వలన ధారాపాతంగా వర్షం కురిసి చిన్నారులు అందరూ తడిసిపోయి వారు చదువుకునే పుస్తకాలు తడిసిపోయి చాలా ఇబ్బంది పడుతున్నారు.ఆ విషయం వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ కు శిశు మందిర్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు తోట జ్యోతి తెలియజేసినారు ప్రస్తుతమునకు,మంచి దళసరి టార్పాలిన్ ఏర్పాటు చేస్తాను. మీరు ఆ కురిసే రేకుల మీద కప్పించండి వచ్చే సంవత్సరం మా మిత్ర బృందం సహాయంతో కొత్త రేకులు వేయిస్తాను అని తెలియజేశాను. ఏదైనా సమస్యతో ఎవరైనా నా వద్దకు వచ్చినప్పుడు నేను మా మిత్ర బృందం ఆ ఇబ్బందిని తీరుస్తాము.ఇప్పుడు ఆ స్కూలుపై కప్పడానికి పదివేల రూపాయలు విలువ గలిగిన టార్పాలిన్ పట్టాన్ని మిత్రుడు కేసా శ్రీనివాస్ సహృదయంతో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేసా శ్రీనివాస్,వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ ,ఆర్యవైశ్య మహిళ ఉపాధ్యక్షురాలు చలవాది రాజ్యలక్ష్మి, డోగోపర్తి సాయిలికిత్ , సాయి పాల్గొన్నారు. ఈ టార్పాలిన్ దాతకు శిశు మందిర్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ధన్యవాదాలు తెలియజేశారు.

## హైదరాబాద్ మియాపూర్ లో ఐదుగురు మృతి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 21**

అనుమానాస్పద స్థితిలో ఐదు మృతదేహాలు. ఒకే కుటుంబానికి చెందినవారిగా స్థానికుల వెల్లడి. ఆత్మహత్య చేసుకున్నట్లు భావిస్తున్న పోలీసులు. మృతుల్లో అత్త, మామ, భార్య, రెండేళ్ల చిన్నారి. ఘటనాస్థలిలో విచారిస్తున్న పోలీసులు.

## తెలంగాణ గ్రామీణాభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేయాలి మంత్రి సీతక్క విజ్ఞప్తి





**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 21**

కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అధ్యక్షతన ఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ సచివాలయం నుండి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ

తెలంగాణలో గ్రామీణాభివృద్ధి పథకాల అమలు సజావుగా జరుగుతోందని, కేంద్రం నుంచి మరింత సహకారం అవసరమని అన్నారు. ప్రధానమంత్రి కృషి సించాయి యోజనలో భాగంగా కేంద్రం కేటాయించిన రూ.368.7 కోట్లలో ఇప్పటివరకు రూ.129.64 కోట్లు (35%) వినియోగించామని, మిగిలిన నిధులను నవంబర్ లోపు పూర్తిగా ఖర్చు చేస్తామని తెలిపారు. దక్కన్ పీఠభూమి నేలల ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, ఈ పథకానికి మరిన్ని నిధులు మంజూరు చేయాలని కోరారు. మంత్రి సీతక్క విజ్ఞప్తికి కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సానుకూలంగా స్పందించారు. వచ్చే సెప్టెంబర్ 4, 5 తేదీల్లో రాజస్థాన్‌లోని ఉదయపూర్‌లో దేశవ్యాప్తంగా గ్రామీణాభివృద్ధి మంత్రుల "చింతన్ శివిర్" జరుగనుందని, అందులో తెలంగాణ అవసరాలపై ప్రజెంటేషన్ ఇవ్వాలని సూచించారు. తెలంగాణలో అమలవుతున్న వినూత్న పథకాలను ఆ వేదికపై ప్రదర్శించాలని సూచించారు. అలాగే గ్రామీణ మహిళల ఆర్థిక బలోపేతం కోసం కేంద్రం నుంచి పూర్తిస్థాయి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి స్పందనకు మంత్రి సీతక్క ధన్యవాదాలు తెలిపారు.

## కేటీఆర్ కీలక నిర్ణయం కవిత లేఖాస్త్రం

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 21**

బీఆర్ఎస్ పార్టీలో అధిపత్యం కోసం జరుగుతున్న అంతర్గత పోరు తారా స్థాయికి చేరుకొంది. ఇంకా చెప్పాలంటే.. బీఆర్ఎస్ పార్టీ అధినేత కుమారుడు కేటీఆర్‌కు కుమార్తె కల్వకుంట్ల కవిత మధ్య పరిస్థితి ఉప్పు నిప్పుగా మారింది. అలాంటి వేళ.. కవిత ఎపిసోడ్‌పై బీఆర్ఎస్ పార్టీలో తీవ్ర ఉత్కంఠ కొనసాగుతోంది. తాజాగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షురాలు కవితను ఆమె పదవి నుంచి సోదరుడు కేటీఆర్ తొలగించారు. కవిత స్థానంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను నియమించారు. ఈ నేపథ్యంలో ఆమెరికా పర్యటనలో ఉన్న కల్వకుంట్ల కవిత స్పందించారు. ఆ క్రమంలో సింగరేణి కార్మికులకు కవిత గురువారం ఒక బహిరంగ లేఖ రాశారు. ఆ లేఖలో తన సోదరుడు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, తన సోదరుడు కేటీఆర్ లక్ష్యంగా కవిత తీవ్ర విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ పార్టీలో తాజాగా ఇటీవల చోటుచేసున్న పరిణామాలపై కె. కవిత తీవ్ర ఆందోళన చెందారు. బీఆర్ఎస్ పార్టీలో తనపై కుట్ర జరుగుతోందని కవిత మరోసారి ఆరోపించారు. తాను ప్రశ్నించినందునే పార్టీలో తనపై కొందరు కక్ష కట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ హితం కోరి తాను మాజీ సీఎం, బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు లేఖ రాశానని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో పార్టీలోని నేతలు తన పట్ల కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి కేసీఆర్‌కు తాను రాసిన లేఖ తర్వాత తనను వేధింపులకు గురిచేస్తున్నారని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. తాను అమెరికా పర్యటనలో ఉండగా.. కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా తనను టీబీజీకేఎష్ నుంచి తొలగించారని ఆ లేఖలో ఎమ్మెల్సీ కవిత




స్పష్టం చేశారు.

విదేశీ పర్యటనలో కవిత.

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు , ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్నారు. ఆమె చిన్న కుమారుడు ఆర్యకు అమెరికా యూనివర్సిటీలో సీట్ వచ్చింది. దీంతో అతడిని యూనివర్సిటీలో జాయిన్ చేసేందు ఆర్యతో కలిసి ఆమె అమెరికాకు వెళ్లారు. ఈ పర్యటనకు వెళ్లే ముందు బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను తన కుటుంబంతో కలిసి కవిత కలిశారు. ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్‌లో తండ్రి కేసీఆర్ నుంచి కల్వకుంట్ల కవిత కుటుంబం ఆశీర్వాదం తీసుకుంది. ఆ వెంటనే కవిత కుటుంబం హైదరాబాద్‌కు చేరుకుంది. ఆ మరునాడే తన కుమారుడితో కలిసి.. కవిత అమెరికాకు పయనమైయ్యారు. ఆమె విదేశీ పర్యటనలో ఉండగా.. సింగరేణి సంస్థలకు చెందిన పదవిని కొప్పుల ఈశ్వర్‌కు కేటీఆర్ కట్టబెట్టారు. ఈ నేపథ్యంలో సింగరేణి కార్మికులను ఉద్దేశిస్తూ.. కల్వకుంట్ల కవిత అమెరికా నుంచి లేఖ రాశారు. దీంతో బీఆర్ఎస్ పార్టీలో అన్నచెల్లమ్మల మధ్య పోరు తార స్థాయికి చేరిందనే వార్తలు వెలువడుతున్నాయి..

## గుంతలు పడిన రోడ్లపై టోల్ వసూలు చేయకూడదుసుప్రీంకోర్టు

### వాహనదారులపై టోల్ బాదుడుపై ఎన్?హెచ్ఏఐపై సుప్రీంకోర్టు ఫైర్

### గుంతలు పడి, ట్రాఫిక్ జామ్ అయిన రోడ్లపై టోల్ వసూలు చేయకూడదని తీర్పు

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 21**

గుంతలు పడిన, డ్రైవింగ్ చేయడానికి అనువుగా లేని, ట్రాఫిక్ జామ్ అయిన రహదారులపై వాహనాదారులను టోల్ చెల్లించాలని బలవంతం చేయరాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. త్రిస్సూర్ జిల్లాలోని పలియక్కర ప్లాజా వద్ద టోల్ వసూలును నాలుగు వారాలపాటు నిలిపివేస్తూ కేరళ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వును దేశ అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని జస్టిస్ కె.వినోద్ చంద్రన్, జస్టిస్ ఎన్వీ అంజరియాతో కూడిన ధర్మాసనం భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్?హెచ్ఏఐ), టోల్ వసూల్ సంస్థ దాఖలు చేసిన అప్పీల్?ను కొట్టివేసింది. ఈ క్రమంలో నిలిపివేసిన టోల్ వసూలు వల్ల కలిగే ఆర్థిక నష్టం కంటే పౌరుల సంక్షేమానికి తొలి ప్రాధాన్యం ఇచ్చామని ఈ సందర్భంగా ధర్మాసనం వ్యాఖ్యానించింది.

ఇటీవల కేరళలోని త్రిసూర్ జిల్లా ఎడప్పల్లి – మన్నుత్తి జాతీయ రహదారిలో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. దీంతో గంట ప్రయాణానికి కాస్త ఏకంగా 12 గంటలు పట్టింది. దీనిపై స్థానిక మీడియా సైతం పెద్ద ఎత్తున కథనాలు ప్రచురించింది. ట్రాఫిక్‌కు సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ క్రమంలో ట్రాఫిక్‌ను కేరళ హైకోర్టు డివిజన్ బెంచ్ తీవ్రంగా పరిగణించి కీలక నిర్ణయం తీసుకుంది. వాహనదారులు 4వారాల పాటు టోల్ చెల్లించవద్దని తీర్పునిచ్చింది. రహదారులు సరిగ్గా నిర్వహించకపోవడం, ట్రాఫిక్ రద్దీ కారణంగా హైవేలోకి ప్రవేశించడానికి అంతరాయం ఏర్పడినప్పుడు ప్రజల నుంచి టోల్ రుసుములు వసూలు చేయలేరని స్పష్టం చేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ ఎన్?హెచ్ఏఐ, టోల్ వసూల్ సంస్థలు



సుప్రీంకోర్టును ఆశ్రయించగా చుక్కెదురైంది. కేరళ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది.

హైకోర్టు వాదనతో ఏకీభవించిన సుప్రీంకోర్టు

టోల్ చెల్లించే పౌరుడు మంచి రోడ్లను డిమాండ్ చేసే సంబంధిత హక్కును పొందుతాడనే కేరళ హైకోర్టు అభిప్రాయంతో సుప్రీంకోర్టు ధర్మాసనం ఏకీభవించింది. టోల్ చెల్లించే వారి హక్కు రక్షించకపోతే ఎన్ హెచ్ఏఐ లేదా లేదా దాని ఏజెంట్లు టోల్ చెల్లించమని డిమాండ్ చేయలేరని స్పష్టం చేసింది. "హైకోర్టు వాదనతో మేము ఏకీభవించకుండా ఉండలేం. చట్టబద్ధమైన నిబంధనల ప్రకారం ప్రజలు టోల్ ఫ్రీ రుసుము చెల్లించాల్సిన బాధ్యత వారి రహదారి వినియోగం అడ్డంకులు లేకుండా ఉంటుందనే హామీపై ఆధారపడి ఉంటుంది. ఎన్ హెచ్ఏఐ లేదా దాని ఏజెంట్లు అలాంటి సదుపాయాలను వినియోగదారుడి కల్పించడంలో విఫలమైతే ప్రజల చట్టబద్ధమైన అంచనాలను ఉల్లంఘించడమే అవుతుంది. ఇది టోల్ వ్యవస్థ పునాదిని దెబ్బతీస్తుంది. పౌరులు తాము ఇప్పటికే పన్నులు చెల్లించిన రోడ్లపై ప్రయాణించడానికి స్వేచ్ఛగా ఉండాలి. కాలువలు, గుంతల్లో ప్రయాణించడానికి మరిన్ని పన్నులు చెల్లించాల్సిన అవసరం లేదు." అని సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది...

# దమ్మాయిగూడ లోని అహ్మద్ గూడ 2 బిహెచ్ కె కాలనీలలోని సమస్యలను జిల్లా కలెక్టరు ప్రత్యక్షంగా పరిశీలించారు......





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ దమ్మాయిగూడ నివాస్ న్యూస్ ప్రతినిధి:- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా. దమ్మాయిగూడ లోని అహ్మద్ గూడ 2 బిహెచ్ కె కాలనీలలోని సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మను చౌదరి స్థానికులకు తెలిపారు. గురువారం కీసర మండలంలోని దమ్మాయిగూడ లోని అహ్మద్ గూడ 2 బిహెచ్ కె కాలనీలలోని సమస్యలను జిల్లా కలెక్టరు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ 41 బ్లాకులలో ఉన్న సమస్యలలో కొన్నింటిని ప్రత్యక్షంగా పరిశీలించాలని తప్పకుండా మీ సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తానని కలెక్టరు తెలిపారు. ఎలక్ట్రిసిటి ఫ్లక్చ్యువేషన్, ట్రాన్స్ ఫార్మర్లలకు కంచెతో భద్రత, కొన్ని ట్రాన్స్ఫర్మర్లను వేరే చోటికి మార్చడం వంటి సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని కలెక్టరు తెలిపారు. సెల్ ఫోన్ సిగ్నల్స్ కొరకు సెల్ టవర్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిస్తామని సూచించారు. వర్షం నీరు పోవడానికి పైప్ లైన్ల మరమ్మత్తులు, ఇళ్లలో గోడలు బీటలు నీరు కారడం వంటి సమస్యలను పరిష్కరిస్తామని, అదే విధంగా లిఫ్ట్ మరమ్మత్తులు చేయించడమే కాకుండా సెల్లార్ లోని నీటి వల్ల ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. పిల్లలు ఆడుకోవడానికి పార్కు, ఆట వస్తువులు సమకూర్చడమే కాకుండా పార్కు ప్రక్కనే ఉన్న సంపుకు ప్రహరీ ఏర్పాటు చేస్తామన్నారు. 9వ అంతస్తు పైన నీరు కారకుండా పైన మొత్తం చిప్పింగ్ వర్క్ చేయిస్తామని, స్కూలు, బస్తీ దవఖానా, అంగన్ వాడీ సెంటర్ ఏర్పాటు చేయడానికి పరిశీలిస్తామన్నారు. స్ట్రీట్ లైట్లు, బస్సు సౌకర్యం కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. మున్సిపాలిటి ప్రతిరోజు వచ్చి చెత్త సేకరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంతే కాకుండా మీ పరిసరాలను మీరు శుభ్రంగా ఉంచుకుంటే పాములు, తేళ్లురావని స్థానికులకు సూచించారు. ప్రతి ఇంటిలోనికి నీరు వస్తుందని, డ్రెనేజీ వాటర్ పైకి వస్తున్నాయని స్థానికులు తెలుపగా, కలెక్టర్ స్పందిస్తూ ప్రతి సమస్యను తప్పకుండా పరిష్కరిస్తామని అన్నారు. ధార్మికత, ఆధ్యాత్మిక పెంపొందేలా మీరు కోరిన చోట మందిరం, మసీదు, చర్చి నిర్మించి ఇస్తామని కలెక్టరు సూచించారు. అంతే కాకుండా మీరురెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని ఎన్నికలు నిర్వహించి మీలో కొంత మందిని ఎన్నుకొని వారిద్వారా ప్రస్తుత సమస్యలు కాకుండా భవిష్యత్తులో ఎదురయే సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఇవే కాకుండా స్థానికులు కోరిన స్మశాన వాటిక, సెల్ టవర్, ఉపాధి వంటి సమస్యలను కూడా పరిష్కరిస్తానని కలెక్టరు వివరించారు. కలెక్టర్ అన్ని బ్లాకులు కలియ తిరిగి సమస్యలను పరిశీలించి స్పందించినందుకు స్థానికులు చప్పట్లతో హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా హౌజింగ్ అధికారి రమణ మూర్తి, కీసర ఎంఆర్ఓ అశోక్, దమ్మాయిగూడ మున్సిపల్ కమీషనర్ వెంకట్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.....

# ఏజెన్సీ సమస్యల పైన రాష్ట్ర స్థాయి సమావేశం లో అధికారికంగా పాల్గొన్న న్యాయవాదివాసం నాగరాజు

**ఏజెన్సీ సమస్యల పైన రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించిన రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి..**

**ఏజెన్సీ సమస్యలు పరిష్కరించాలి అంటూ అధికారులను ఆదేశించిన కోదండ రెడ్డి**

**పోడు భూములకు రుణాలు సకాలంలో ఇవ్వాలని బ్యాంక్ అధికారులకు సూచన..**

**పాలెం వాగు ప్రధాన కాలువకు మోటార్లు పెట్టుకునే అవకాశం ఇవ్వాలని ఇరిగేషన్ అధికారులను కోరిన కోదండ రెడ్డి..**

**ఏజెన్సీ చట్టాలను అమలు చేయాలని కోరిన ఆదివాసీ వాసం నాగరాజు**





హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 21

రాష్ట్రం లో దశాబ్దాలుగా పేరుకుపోయిన ఆదివాసీల సమస్యలను పరిష్కరించాలని ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో ఈనెల 14 న రాష్ట్ర రైతు వ్యవసాయ సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి కి సంఘ నాయకులు కొర్స నర్సింహా మూర్తి, వాసం నాగరాజు వినతిపత్రం అందించారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని చైర్మన్ కోదండ రెడ్డి రాష్ట్ర స్థాయిలో అన్ని శాఖల అధికారులతో బుధవారం హైదరాబాద్ లోని బూర్గుల రామకృష్ణారావు భవనం లోని తన అధికార కార్యాలయం లో సమీక్షా సమావేశం నిర్వహించినట్టు ఆదివాసీ అడ్వకేట్, ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు తెలిపారు . హక్కు పత్రాలు ఉన్న పోడు భూములకు బ్యాంక్ రుణాలు సకాలంలో చెల్లించాలని అధికారులను కోదండ రెడ్డి కోరినరాని అన్నారు . పాలెం వాగు ప్రాజెక్ట్ ప్రధాన కాలువకు 11 కిలోమీటర్లు మేరకు లెవన్ కేవీ లైన్ ఇస్తే ఆదివాసీ రైతులు ఉచిత విద్యుత్ ద్వారా సాగు చేసుకొని బాగుపడుతారని ఇరిగేషన్ అధికారులకు తెలిపారు అని వివరించారు . పోడు రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని అటవీ శాఖా అధికారులకు కోదండ రెడ్డి తెలియ జేశారు అని అన్నారు . త్వరలో సాగులో ఉన్న భూములకు అసైన్మెంట్ ప్రక్రియ ద్వారా పట్టాలు మంజూరు చేసే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా ట్రైబల్ కమిషన్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ షెడ్యూల్ ఏరియాలో విద్య, వైద్య సేవలు మెరుగు పర్చాలని, ఆదివాసీ గిరిజనులను అన్ని రంగాలల్లో ముందుండే లాగా చూడాలని అన్నారు. ములుగు జిల్లాలో జరిగిన మొక్కజొన్న కుంభ కోణంలో ఆదివాసీల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం బలంగా నిలబడింది అన్నారు. ఆదివాసీ గిరిజన న్యాయవాదులు ఆదివాసీల పక్షాన నిలబడాలని, వారికీ అవసరం అనుకుంటే ఉచిత న్యాయ సహాయం అందించాల్సిన అవసరం ఉందని కోదండ రెడ్డి న్యాయవాదులకు సూచించారు అని తెలిపారు . రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో ఆదివాసీలకు గిరిజనులకు అన్యాయం జరిగితే ఊరుకోబోదని అన్నారు. ఆదివాసీ గిరిజన న్యాయ వాదులకు సామాజిక బాధ్యత కలిగి ఉండాలని తెలిపినట్టు వివరించారు . సాగులో ఉన్న పోడు రైతుకు హక్కు పత్రాలు ఇవ్వాలని కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి ని న్యాయ వాది వాసం నాగరాజు కోరినట్లు తెలిపారు. అటవీ, రెవిన్యూ శాఖల మధ్య వివాదస్పదంగా ఉన్న భూములను జాయింట్ సర్వే చేసి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. పోడు భూములకు కూడా రెవిన్యూ భూములకు వలే ప్రత్యేక పోర్టల్ పెట్టి ఆన్లైన్ పహాణిలు జారీ చేయాలనీ కోరినారు. సాగులో ఉన్న ప్రభుత్వ భూములకు ఆసైన్మెంట్ ప్రక్రియ ద్వారా పట్టాలు మంజూరు చేయాలనీ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ఆదివాసీల సర్వతో ముఖాభి వృద్ధికి పాటు పడాల్సిన ఐటీడీఏ ల పని తీరు మెరుగు పర్చాలని అన్నారు. కమిషన్ సభ్యులు భూమి సునీల్, భవాని రెడ్డి గంగాధర్ యాదవ్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి రాముల్ నాయక్ అగ్రికల్చర్ డైరెక్టర్ గోపి,ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నుండి రమణారెడ్డి, ట్రైబల్ వెల్ఫేర్ నుండి సర్వేశ్వర్ రెడ్డి భద్రాచలం ఏటూర్ నాగారం ఉట్నూరు మన్ననూర్ ఐటీడీఏ అధికారులు, సి సి ఎల్ ఏ అడిషనల్ కమిషనర్ అధికారుల తో పాటు తెలంగాణ అడ్వకేట్ మంగీలాల్ నాయక్ వాసం ఆనంద్ తెలంగాణ లోని అన్ని బ్యాంక్ ల అధికారులు ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# క్రీడలు మానసిక ఉల్లాసానిస్తాయి: ఎస్సై నరేష్ కుమార్

**విద్యార్థులు క్రీడలతో పాటు చదువులోనూ రాణించాలి**

**రాజీవ్ గాంధీ మెమోరియల్ ట్రోఫీ కైవాసం చేసుకున్న శ్రీ చైతన్య పాఠశాల**

నివాస్ న్యూస్ కొత్తగూడెం

ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన "రాజీవ్ గాంధీ మెమోరియల్ ట్రోఫీ - 2025"ని కొత్తగూడెం లోని శ్రీ చైతన్య స్కూల్ కైవసం చేసుకుంది. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం సమీపంలోని హేమచంద్రపురంలో గల భద్రాద్రి కొత్తగూడెం క్రికెట్ అకాడమీ మైదానంలో అండర్ 14 జట్లకు మధ్య జరిగిన రాజీవ్ గాంధీ మెమోరియల్ ట్రోఫీ టోర్నమెంట్ ఫైనల్స్ ఘనంగా ముగిసింది. ఈ ట్రోఫీ ప్రధానానికి ముఖ్యఅతిథిగా ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కొండపర్తి నరేష్ కుమార్ హాజరయ్యారు. ఫైనల్స్ మ్యాచ్లో శ్రీ శారద విద్యాలయ స్కూల్ జట్టుపై నిర్ణీత 20 ఓవర్లలో 103 పరుగుల లక్ష్యాన్ని శ్రీ చైతన్య స్కూల్ జట్టు చేదించి విజేతలుగా నిలిచారు. విన్నర్స్,రన్నర్స్ జట్లకు ముఖ్యఅతిథిగా హాజరైన ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్ బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే క్రీడలపై బలమైన సంకల్పంతో మక్కువ పెంచుకుంటే భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా విద్యార్థులు రాణించగలరని అన్నారు. ఈ టోర్నమెంట్ లో ఫైనల్స్ వరకు చేరుకొని విన్నర్స్, రన్నర్స్ గా నిలిచిన జట్లను ఆయన అభినందించారు. ఈ టోర్నమెంట్ కన్వీనర్లుగా మతిన్ (ఖమ్మం), పంతంగి సాయి నిరంజన్ (భద్రాద్రి కొత్తగూడెం), ఆర్గనైజర్లుగా




బోయిని ప్రసాద్, మార్గం నరేందర్, పదిరి నర్సిరెడ్డి వ్యవహరించారు. ఈ ఫైనల్ టోర్నమెంట్ ముగింపు వేడుకలు క్రీడాకారులు, తల్లిదండ్రులు,పాఠశాల పీఈటీలు, యాజమాన్యాలు పాల్గొన్నారు.

# నాగారం మున్సిపాలిటీ స్టార్ ఫంక్షన్ హాల్ లో గణేష్ ఉత్సవ కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు....





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర

మేడ్చల్ జిల్లా : నాగారం మున్సిపాలిటీ స్టార్ ఫంక్షన్ హాల్ లో గణేష్ ఉత్సవ కమిటీ సమన్వయ సమావేశం క నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కీసర ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి,కుషాయిగూడ ఎసిపి వెంకట్ రెడ్డి.మేడ్చల్ జిల్లా కలెక్టర్, ఆర్డిఓ ఆదేశాల మేరకు నాగారం స్టార్ ఫంక్షన్ హాల్ లో ఈ సమావేశం జరిగింది . ఈ కార్యక్రమంలో కుషాయిగూడ ఎ సి పి వెంకట్ రెడ్డి,ఆర్డీవో ఉపేందర్ రెడ్డి, ఎం ర్ ఒ అశోక్ కుమార్ , ట్రాఫిక్ సి ఐ. శివ శంకర్ . కీసర సీ.ఐ ఆంజనేయులు , జహార్ నగర్ సి.ఐ సైదయ్య , నాగారం కమిషనర్ భాస్కర్ రెడ్డి. దమ్మాయిగూడ కమీషన్ వెంకట్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు....

# హరిత సేన రాష్ట్ర మహిళా విభాగ రాష్ట్ర అధ్యక్షురాలు నాయకపు మాధురి వెంకటేష్


మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నివాస్ న్యూస్ ప్రతినిధి:-


ఈరోజు హరిత సేన రాష్ట్ర మహిళా విభాగ రాష్ట్ర అధ్యక్షురాలు నాయకపు మాధురి వెంకటేష్ చేతుల మీదుగా కీసర సి,ఐ అర్వపల్లి ఆంజనేయులు, కీసర ఆర్ డి ఓ వెంకట ఉపేందర్ రెడ్డి లకు మట్టి విత్తన గణపతిని అందజేశారు. పర్యావరణాన్ని కాపాడాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. మట్టి గణపతిని పూజిస్తే ప్రకృతిని పూజించినట్లేనని వారు అన్నారు ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలనే పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్,ఐ లు వెంకటేష్, నాగరాజు, హరిప్రసాద్ ,కీసర మండల బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు గోరంటి ప్రవీణ్, గ్రామ అధ్యక్షులు చినింగని బాల్ రాజ్, మాజీ వార్డు సభ్యులు అల్లాదుర్గం ఆంజనేయులు, గ్రామ సోషల్ మీడియా అధ్యక్షులు మెట్టు సతీష్ యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు......





# సికింద్రాబాదు నుండి శామీర్ పేట్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి స్థల సేకరణ పురోగతి పై హెచ్ఎండిఎ కమీషనర్ సర్ఫరాజ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.....








మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నివాస్ న్యూస్ ప్రతినిధి:-

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా. సికింద్రాబాదు నుండి శామీర్ పేట్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి స్థల సేకరణ పురోగతి పై హెచ్ఎండిఎ కమీషనర్ సర్ఫరాజ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో మెట్రోపాలిటన్, హైదరాబాదు, మేడ్చల్ జిల్లా అధికారులతో నిర్వహించారు. భూసేకరణలో ఇళ్లు, స్థలాలు కోల్పయిన వారికి ఆర్ అండ్ ఆర్ పాలసీ ప్రకారం పరిహారం అందించాలని, అవసరమైన చోట ప్రత్యామ్నాయంగా ఇళ్లు అందించాలని సూచించారు. అల్వాల్ లోని సత్యా అపార్ట్ మెంట్ వారికి కలిగే నష్టాన్ని అంచనా వేసి నివేదిక సమర్పించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శామీర్ పేట లోని భూ సేకరణలో ఉన్న సాయిబాబా గుడి స్థలానికి మరొక చోట స్థలాన్ని కేటాయించి గుడి నిర్మించడానికి గ్రామస్తులను ఒప్పించాలని సూచించారు. అదే విధంగా ప్రభుత్వ కార్యాలయాలకు అవసరమైన స్థలాన్ని గుర్తించి వివరాలు తెలియజేయాలన్నారు. భూసేకరణ కార్యక్రమాన్ని త్వరితగతిన చేపట్టాలని కమీషనర్ అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి పాల్గొని కమీషనర్ కు వివరాలు తెలియజేసారు. ఎస్డసి డిప్యూటి కలెక్టర్ మాలతి, అల్వాల్, శామీర్ పేట్ మండల తహసీల్దార్లుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు....

# మంత్రివర్గ భేటీకి ముందు ఎమ్మెల్యేల వివాదస్పద ఘటనలపై మంత్రులతో నారా లోకేశ్ ప్రస్తావన

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్

ఆగస్టు 21 దగ్గుబాటి ప్రసాద్, కూన రవి, బుడ్డా రాజశేఖర్ రెడ్డి, నజీర్ అహ్మద్ అంశాల ప్రస్తావన శ్రీకాంత్?కు పెరోల్ సిఫార్సు చేసిన కోటంరెడ్డి, సునీల్ అంశాలపై ప్రస్తావన అనంతపురం, శ్రీశైలం ఎమ్మెల్యేలు సహా ఏడుగురి తీరు సరికాదన్న లోకేశ్ సీఎం కూడా ఏడుగురు ఎమ్మెల్యేల వ్యవహారశైలిపై ఆగ్రహంతో ఉన్నారన్న లోకేశ్ పెరోల్ విషయాల్లో ఎమ్మెల్యేలు సిఫార్సు చేస్తే ఆచితూచి వ్యవహరించాలని అనితకు సూచన దివ్యాంగుల పింఛన్ల తొలగింపుపై ఫిర్యాదులను లోకేశ్ దృష్టికి




తెచ్చిన మంత్రులు అర్హులు నష్టపోకుండా పింఛన్లు ఇచ్చేలా చర్యలు తీసుకుందామన్న లోకేశ్

# రేపు తెలంగాణ బంద్. పెరుగుతున్న మద్దతు

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 21

మార్వాడీ వ్యాపారులకు వ్యతిరేకంగా ఓ యు.జేఏసీ పిలుపునిచ్చిన రేపటి తెలంగాణ బంద్కు మద్దతు పెరుగుతోంది. యాదాద్రి జిల్లా వ్యాపారులు రేపు షాపులు మూసివేస్తున్నట్లు ప్రకటించారు. నారాయణపేట జిల్లాలోని మక్తల్ సహా నల్గొండ జిల్లాలోని హాలియా, దేవరకొండలో బంద్ పాటిస్తున్నట్లు పేర్కొన్నారు. మార్వాడీలు నాసిరకం సామగ్రిని తక్కువ ధరకు అమ్ముతూ కస్టమర్లను, లోకల్ వ్యాపారస్థులను నష్టపరుస్తున్నారని ఆరోపించారు.



# 21గురువారం సాయంత్రం ఢిల్లీకి ఏపీ సీఎం చంద్రబాబు

ఎకనమిక్ టైమ్స్ వరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సుకు హాజరు కానున్న సీఎం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 21**

అమరావతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇవాళ ఢిల్లీ వెళ్లనున్నారు. సాయంత్రం 6 గంటలకు గన్నవరం ఎయిర్ పోర్ట్ నుంచి బయలుదేరి ఢిల్లీ వెళతారు. రేపు మధ్యాహ్నం 2 గంటలకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ తో సీఎం భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర మంత్రికి వివరించి ఆర్థిక సాయం కోరనున్నారు. సాస్కి తో పాటు పూర్వోదయ పథకం తరహాలో కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా రాష్ట్రానికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేయనున్నారు. రేపు సాయంత్రం 5 గంటలకు ఢిల్లీలోని ఓ ప్రైవేటు హెూటల్ లో ఎకనమిక్ టైమ్స్ నిర్వహించే వరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సుకు ముఖ్యమంత్రి హాజరవుతారు. అదే రోజు రాత్రి సీఎం చంద్రబాబు ఢిల్లీ నుంచి అమరావతికి తిరుగు ప్రయాణం అవుతారు.

# మొత్తం 33 అజెండా అంశాలకు మంత్రివర్గం ఆమోదం.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 21**

జలవనరులశాఖ పనులకు సంబంధించి మరో 11అంశాలకు ఆమోదం. ఏపీ సర్క్యులర్ ఎకానమీ, వేస్ట్ రీసైక్లింగ్ పాలసీ (4.0) 2025-30కి ఆమోదం. పర్యాటక ప్రాజెక్టులకు ప్రభుత్వ భూముల కేటాయింపు మార్గదర్శకాలకు ఆమోదం. అధికారిక భాష కమిషన్ పేరు మార్పునకు కేబినెట్ ఆమోదం. మండలి వెంకట కృష్ణారావు అధికారిక భాష కమిషన్'గా మార్పునకు ఆమోదం. సాగుభూమిని వ్యవసాయేతరంగా మార్పునకు నాలా చట్ట సవరణలకు ఆమోదం. 51వ సీఆర్డీఏ సమావేశం ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం. రాజధాని పరిధి 29 గ్రామాల్లో రూ.904 కోట్లతో మౌలిక వసతులకు ఆమోదం. సీఆర్డీఏ పరిధిలో సంస్థలకు భూకేటాయింపునకు ఆమోదం. మంత్రి వర్గ ఉపసంఘం సిఫార్సులకు కేబినెట్ ఆమోదం.

# మనుషులపై కొంచెం దయ చూపించండి




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 21**

రామాంతపూర్ దుర్ఘటనపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు ఒకరు కాదు ఇద్దరు కాదు ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు..వారి ప్రాణాలకు బాధ్యులు ఎవరు? అంటూ ప్రశ్నించిన హైకోర్టు న్యాయమూర్తి ఎలాంటి నోటీసులు లేకుండా కేబుల్ వైర్లు తొలగించారని, అన్ని అనుమతులు తీసుకున్నాకే కరెంట్ స్తంభాలపై వేర్లు ఏర్పాటు చేశామని విద్యుత్ శాఖకు వ్యతిరేకంగా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన భారతి ఎయిర్‌టెల్ ఈ పిటీషన్ విచారణ నేపథ్యంలో రామంతపూర్ ఘటనకు అందరూ బాధ్యులేనని, ఆరుగురు ప్రాణాలు కోల్పోయారని, ప్రజల పట్ల దయ చూపండని వ్యాఖ్యానించిన హైకోర్టు జస్టిస్ నగేశ్ భీమపాక అసలు మనుషులే లేకపోతే కేబుల్ వైర్లు ఎందుకని, ఈ ఘటనతో తమకు సంబంధంలేదని తప్పించుకోవడం సరికాదని పేర్కొన్న హైకోర్టు జస్టిస్ నగేశ్ భీమపాక ధర్మాసనం.

# అన్నదాత సుఖీభవ

స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ కారణంగా పెండింగ్ లో ఉంచిన 1,04,107 మంది రైతుల ఖాతాల్లో అమౌంట్ విడుదల




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 21**

ఈ-కేవైసీ, ఎన్ పి సి ఐ క్రమబద్ధీకరణ పూర్తి చేసుకున్న మరో 38,658 మందికి రూ.5,000 చొప్పున జమ చేసిన ప్రభుత్వం.

# ఎంఎల్ఏ బుడ్డాపై సీఎం చంద్రబాబు ఫైర్ కేసు నమోదు




**ఏపీ శ్రీశైలం నివాస్ న్యూస్ ఆగస్టు 21**

శ్రీశైలం ఎం.ఎల్.ఎ బుడ్డా రాజశేఖర్రెడ్డి తీరుపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. అటవీ సిబ్బందితో గొడవపై ఆరా తీసిన చంద్రబాబు.. బుడ్డా తీరు వివాదాలకు ఆస్కారం ఇవ్వడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తప్పు ఎవరిదైనా కేసు నమోదు చేయాలని, ఘటనపై పూర్తి నివేదిక ఇవ్వాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

# ఉచిత ప్రయాణానికి త్వరలో స్మార్ట్ కార్డులు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 21**

స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలకు అతి త్వరలోనే క్యూఆర్ కోడ్తో కూడిన స్మార్ట్ కార్డులు అందిస్తామని మని ఆర్టీసీ ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరు మలరావు తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలోని ఆర్టీసీ డిపోను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఇప్పటికే రోజుకు 18 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని, ఈ సంఖ్య రాబోయే రోజుల్లో 26 లక్షలకు పెరుగుతుందని అంచనా వేశారు. ఉచిత బస్సు పథకం కారణంగా ఆర్టీసీ ఆదాయానికి గండి పడకుండా ప్రభుత్వమే భరి స్తుందని ఎండీ తెలిపారు.

# ఆ సమాచారం గగన్‌యాన్‌కు పనికొస్తుంది శుభాంశు




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 21**

దిల్లీఐఎస్ఎస్ నుంచి కొన్ని ఫొటోలు తీసుకొచ్చామని భారత వ్యోమగామి కెప్టెన్ శుభాంశు శుక్లా తెలిపారు. అంతరిక్షం నుంచి భూమిని చూస్తే అద్భుతంగా అనిపించిందని చెప్పారు. ఈ మిషన్ కోసం మన శాస్త్రవేత్తలు ఎంతో కష్టపడ్డారన్నారు. "అంతరిక్ష యానం కోసం చాలా శిక్షణ తీసుకున్నా. ఏడాదిగా ఈ మిషన్ కోసం ఎంతో సమాచారం సేకరించా. నేను సేకరించిన సమాచారం గగన్‌యాన్ మిషన్ కోసం పనికొస్తుంది. భారతీయుడి కలను నెరవేర్చడం నాకు గర్వకారణం. అంతరిక్ష యానం కోసం శరీరాన్ని సిద్ధం చేసుకోవడం మరిచిపోలేని అనుభవం" అని శు భాంశు శుక్లా పేర్కొన్నారు.

# టీఎన్జీఓస్ ఆధ్వర్యంలో మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలో బోనాల సంబరాలు





**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నివాస్ న్యూస్ ప్రతినిధి**

తెలంగాణా నాన్ గజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ (టీఎన్జీఓస్) మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో బోనాల పండుగను అట్టహాసంగా నిర్వహించారు. అంతయ్యపల్లిలోని ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసెస్ కాంప్లెక్స్ (ఐడీఓసీ)లో జరిగిన ఈ వేడుకలకు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

సంబరాల ఘట్టం:

ఉత్సవం: జిల్లా అధ్యక్షులు రవి ప్రకాశ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పొతరాజుల ఊరేగింపులు, డప్పుల వాయిద్యాలు, కళాకారుల ప్రదర్శనలు పండుగ వాతావరణాన్ని రసవత్తరంగా మార్చాయి.

బోనం సమర్పణ: టీఎన్జీఓస్ రాష్ట్ర అధ్యక్షులు, టీజాక్ చైర్మన్ మారాం జగదీశ్వర్ స్వయంగా బోనం ఎత్తి అమ్మవారికి సమర్పించారు.



ఉద్యోగుల ఐక్యత: జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు, వివిధ విభాగాల ప్రతినిధులు ఈ వేడుకల్లో పాల్గొని ఐక్యతను చాటుకున్నారు. కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి, మెడ్చల్, శామీర్‌పేట్, కలెక్టర్ కార్యాలయం, వెటర్నరీ ఫారం, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం, పంచాయతీ కార్యదర్శులు, సర్వే అండ్ ల్యాండ్స్ రికార్డ్, చీఫ్ ప్లానింగ్ ఆఫీస్, క్లాస్- ఐ వి వంటి విభాగాల నుంచి అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి టీఎన్జీఓస్ కేంద్రసంఘం అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, కోశాధికారి ఎం. సత్యనారాయణ గౌడ్, సీనియర్ నాయకులు లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి భరత్ కుమార్, అసోసియేట్ అధ్యక్షులు స్యామ్యూల్ పాల్ సహా ఇతర రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. తెలంగాణ సంప్రదాయాలను ప్రతిబింబించే ఈ బోనాల పండుగ ఉద్యోగ సంఘాల మధ్య ఐక్యతను పెంపొందించింది.

# నీటి కుంటలో పడి ఆరుగురు చిన్నారుల మృతి పవన్ కల్యాణ్, నారా లోకేశ్ స్పందన

**చిగిలి గ్రామంలో నీటి కుంటలో పడి ఆరుగురు చిన్నారుల మృతి**
**చిన్నారుల దుర్మరణం అత్యంత బాధాకరమన్న పవన్ కల్యాణ్**
**చిన్నారుల మృతి తీవ్ర ఆవేదనకు గురి చేసిందన్న నారా లోకేశ్**

**కర్నూలు జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 21**

కర్నూలు జిల్లా చిగిలి గ్రామంలో ఆరుగురు చిన్నారులు ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి మరణించిన విషయం విదితమే. ఈ ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

చిన్నారుల దుర్మరణం అత్యంత బాధాకరం: పవన్ కల్యాణ్

కర్నూలు జిల్లా చిగిలి గ్రామంలో చోటుచేసుకున్న విషాదం తీవ్రంగా కలచివేసిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఆ గ్రామంలోని కుంటలో ఈతకు వెళ్లి ఆరుగురు విద్యార్థులు దుర్మరణం పాలైన ఘటన అత్యంత బాధాకరమని అన్నారు. ప్రాణాలు కోల్పోయిన చిన్నారుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు.

తీవ్ర ఆవేదనకు గురి చేసింది: లోకేశ్




కర్నూలు జిల్లా ఆస్పరి మండలం చిగిలిలో నీటి గుంటలో పడి శశికుమార్, కిన్నెరసాయి, భీమా, వీరేంద్ర, మహబూబ్ అనే చిన్నారులు మృతి చెందిన ఘటన తనను తీవ్ర ఆవేదనకు గురి చేసిందని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఎంతో ఉన్నతమైన భవిష్యత్తు గల బాలలు ఇలా అర్ధాంతరంగా చనిపోవడం బాధాకరమన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

# హైదరాబాద్ అమీర్ పేట్‌లో హనీ ట్రాప్ 81 ఏళ్ల వృద్ధుడి నుంచి రూ.ఏడు లక్షలు ఎలా కాజేశారో చూడండి




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 21**

హనీట్రాప్ గురించి తెలిసే ఉంటుంది. రొమాంటిక్ మెసేజెస్, సెక్సువల్ సంభాషణలతో ముగ్గులోకి దించడం. ఈ ట్రాపింగ్ కు యువకుల నుంచి వృద్ధుల వరకు బాధితులు అవుతూనే ఉన్నారు. పండు ముసలివాళ్లలో కూడా ఆశలు రేకెత్తించి ముగ్గులోకి దించి భారీ ఎత్తున డబ్బులు కొట్టేస్తున్నారు సైబర్ నేరగాళ్లు. హైదరాబాద్ వెలుగులోకి వచ్చిన హనీ ట్రాప్ కేసు గురించి తెలిస్తే ఇంత ఈజీగా ముగ్గులోకి దింపుతారా.. ఇంత సింపుల్ గా డబ్బులు కొట్టేస్తారా..? అనే ఆశ్చర్యం కలగక మానదు. అమీర్ పేట్ లో 81 ఏళ్ల వృద్ధుడిని హనీ ట్రాప్ చేసి మోసగించారు సైబర్ చీటర్స్. మాయా రాజ్ పుత్ అనే మహిళ పేరుతో వృద్ధుడికి కాల్స్ చేసి మాటల్లో దించారు దుండగులు. రొమాంటిక్ మెసేజెస్ తో ఆకట్టుకుని.. ఆ తర్వాత కాల్స్ చేసి తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు. జూన్ మొదటి వారం నుంచి వాట్సాప్ కాల్స్ ద్వారా వృద్ధుడిని లైన్లో పెట్టారు కిలాడీ స్కామర్స్. వృద్ధుడితో చనువుగా మాట్లాడుతూ హనీ ట్రాప్ చేశారు దుండగులు. ఆ తర్వాత తమ పర్సనల్ ప్రాబ్లమ్స్ అంటూ కట్టుకథలు చెప్పి డబ్బులు గుంజడం ప్రారంభించారు. వైద్యం ఖర్చులు , ఫ్లాట్ రిజిస్ట్రేషన్ , తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలు విడిపించడం కోసం అంటూ డబ్బులు లాగారు. బాధితుడిని ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేసి రూ.7 లక్షల 11 వేలు కాజేశారు స్కామర్స్. ఇంకా డబ్బులు డిమాడ్ చేయడంతో డౌట్ వచ్చిన వృద్ధుడు కుటుంబ సభ్యులకు చెప్పాడు. కుటుంబ సభ్యుల సహాయంతో సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు బాధిత వృద్ధుడు. త్వరలోనే వారిని పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.